Civil Services (Main) Examination, 2024

PHKM-B-TLG

# తెలుగు / TELUGU

## పేపరు II / Paper II

## (సాహిత్యం) / (LITERATURE)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **250** |
| *Time Allowed : **Three** Hours* | *Maximum Marks : **250*** |

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరున క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

## SECTION A

**Q1.** **ఈ క్రింది ఐదు పద్యాలకు సూచించిన విధంగా 150 పదాలకు మించకుండా సమాధానాలు రాయండి :** *10×5=50*

(a) ఈ కింది పద్యంలోని వాగ్వైభవ వైచిత్రిని, అక్షర రమ్యతను విశదీకరించండి : *10*

విపరీత ప్రతి భాష లేమిటికి నుర్వీనాథ ! యీ పుత్రగా
త్ర పరిష్వంగము సేకొనుము ముక్తాహార కర్పూర సాం
ద్ర పరాగ ప్రసరంబు జందనము జంద్ర జ్యోత్స్నయు బుత్రగా
త్ర పరిష్వంగము నట్లు జీవులకు హృద్యంబె కడున్ శీతమే.

(b) ఈ కింది పద్యంలోని వర్ణనాలంకార శిల్పాన్ని, శబ్ద ప్రయోగ వైశిష్ట్యాన్ని విపులీకరించండి : *10*

మేలిమి మంచు కొండ నుపమింపగ జాలిన యంచ నెక్కి, వా
హ్యాళి నటించి వచ్చు చతురాస్యు నెదుర్కొని నవ్వు దేరగా
వాలిక సోగ కన్నుల నివాళియొనర్చి, ముదంబు గూర్చు వి
ద్యాలయ, వాణి శబ్దములనర్థములన్ సతతంబు మాకిడున్.

(c) ఈ కింది పద్యంలో గూఢ, మర్శ, వ్యంగ్యోక్తులను కవి ఏవిధంగా ఆవిష్కరించాడో వివరించండి : *10*

ఏ నిటులంటి నా వలవ; దింకను నీవును రాజు దమ్ములుం
గా నుచితంబు చూచి మన కార్యము మీ సుజనత్వముం జెడం
గా నొక భంగి సేయక తగం గురు వర్గము తోడి సంధి మీ
కైన తెఱంగునన్ వలచినట్టుల చేయుడు నేర్పు లేర్పడన్

(d) భారతీయ స్త్రీ హృదయంలోని భావావేశాలకు ప్రతీకగా కవి ఈ కింది పద్యాన్ని చిత్రీకరించిన తీరును వివరించండి : *10*

చిత్తము వేరొకర్తు పయి జేర్చి మరల్పగ నేరకేమొ మీ
రత్తరళాక్షి దెచ్చుకొను దేయక నావశమైన బంపు డే
దెత్తు నవశ్యమున్ మరియు దేవరకుంబలె నవ్యధూటి కిం
దొత్తగుచున్ బనుల్ సలుపుదున్ నిజమాడెద దైవ సాక్షిగన్.

(e) ఈ కింది పద్యంలో పౌరాణికాంశాలను క్రోడీకరించండి : *10*

వరమిచ్చినట్టి శంకరుని నెగ్గు దలంచు భస్మాసురుని పేరు బాపినావు
తనయిల్లు గాచు నుగ్రుని బోరుటకు బిల్చు బాణుచేతులు తెగ బరికినావు
తొలిమిన్కులజుని మ్రుచ్చిలిగొన్న సోమకు జంపి విద్యలు ధాతకంపినావు
బలిమిదైత్యులు సుధాకలశమున్గొన వారి వంచించి సురలకు బంచినావు
నిఖిల దైవత కార్యముల్ నిర్వహించు
నీకు నిజ కార్యము భరంచె నిర్వహింప
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ
హతవిమత జీవ, శ్రీకాకుళాంధ్ర దేవ !

**Q2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) భారతీయ సనాతన ధర్మాన్ని దుష్యంత చరిత్ర ద్వారా కవి ఏవిధంగా ఆవిష్కరించాడు. *20*

(b) సుగాత్రి శాలీనుల కథను మానసిక విశ్లేషణ దృక్పథంలో విశ్లేషించండి. *20*

(c) గుణనిధి కథ ద్వారా కవి సమాజానికి తెలియజేయ దలచుకొన్న సందేశాన్ని వివరించండి. *10*

**Q3.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) ద్రౌపది మానసిక భావోద్వేగాలను, అమె వాగ్వైభవాన్ని కవి ఏ విధంగా చిత్రీకరించాడు. *20*

(b) ముల్లరామాయనం బాలకాండలోని 'పద్యరచనా రామణీయకత'ను విపులీకరించిన రీతిని విశ్లేషించండి ? *20*

(c) ఆంధ్రనాయక శతకంలో చిత్రీకరించిన ఆనాటి చారిత్రక సాంస్కృతిక వైభవాలను విశదపరచండి ? *10*

**Q4.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) కళాపూర్ణోదయ కావ్యంలో పింగళిసూరన చిత్రించిన సుగాత్రీశాలినుల దాంపత్యః నేటి ఆధునిక దాంపత్యంతో తులనాత్మకంగా పరిశీలించండి. *20*

(b) కృష్ణరాయబారంలోని దౌత్యసూత్రాలను నేటి రాజకీయ దౌత్య విధానాలతో అన్వయించి విశ్లేషించండి ? *20*

(c) వ్యాజస్తుతి శతకమనేపేరు ఆంధ్ర నాయక శతకానికి ఎలా అన్వయించవచ్చో వివరించండి. *10*

## SECTION B

**Q5. ఈ కింది ఐదు ప్రశ్నలకు సూచించిన విధంగా 150 పదాలకు మించకుండా సమాధానం రాయండి :** ***10×5=50***

(a) ఈ కింది పద్యంలో సమకాలీన వ్యక్తుల దురన్యాయాలను కవి ఏవిధంగా చిత్రీకరించాడు : *10*

"పదవుల పీట లెక్కి యనువారము లంచపు బాడి బర్రెలం
బిదికి గడించి కార్మికుల పేదల చెమ్మట దెచ్చి కాన్కలి
చ్చెదరు పరోపజీవులు విచిత్రపు భక్తులు వేషధార్లు నీ
కెదురయి వచ్చిరే వలదిసీ చెయిచాచకుమమ్మ పక్షిణీ !"

(b) కింది పద్యంలో వ్యక్తమయ్యే విశ్వనాథ తెలుగు ప్రాంతాభిమానాన్ని విపులీకరించండి : *10*

"మాపూర్వాంధ్ర ధరాధినాయక కథామంజూషికా రత్నగా
థా పద్యావళి పేరి హారి సుమనోదామంబు మాధ్వీక భా
షాపృక్తంబు మహాప్రబంధ రచనా సౌందర్యపున్ వాసనల్
తీపై క్రమ్మగ నాంధ్ర సోదరుల కందిత్తున్ గళాంకమ్ముగన్."

(c) ఈ కింది కవిత ద్వారా చారిత్రిక అధ్యయనానికి సంబంధించి శ్రీశ్రీ పేర్కొన్న భావాలను ఆవిష్కరించండి : *10*

"నరజాతి చరిత్ర సమస్తం
పరస్పరా హరణోద్యోగం
నరజాతి చరిత్ర సమస్తం
రణరక్త ప్రవాహ సిక్తం
బీభత్సరస ప్రధానం
పిశాచగణ సమవాకారం
నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకు తినడు."

(d) ‘కావ్యవస్తువు అంటే కావ్యానికి చివర ఉన్న ఈ రెండు పంక్తుల లోనే ఉంది’ - సమర్థించండి : *10*

“కొండవీటను పాదు కొన్నట్టిమట్టిలో
సైతమ్ము కర్పూర సౌరభమ్ములు వీచు.”

(e) ఈ కింది కవితలోని కవిస్వేచ్ఛా ప్రియత్వాన్ని ప్రకృతి తాదాత్మ్యకతను విశదీకరించండి : *10*

“అలరు పడంతె జక్కిలిగింత వెట్టి
విరిచేడె పులకింప సరసను బాడి
మరి యొక్క ననలోడ మంతనంబాడి
వేరొక్క సుమ కాంత వ్రీడ బోగొట్టి
క్రొందేనె సోనల గ్రోలిసోలుటకు
పూవుపూవునకు పోవుచు మందు
నవ్విపోదురు గాకనాకేటిసిగ్గు
పక్షినయ్యెద చిన్నిబుక్షనుయ్యెదను
మధుపనుయ్యెద వింతమెరపునయ్యెదను
పాటనయ్యెద కొండవాగు నయ్యెదను”

**Q6.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) భారతీయ చక్రవర్తుల ధర్మనిష్ఠా తత్పరతను "మాధవ వర్మ" కవితా ఖండిక ద్వారా కవి ఆవిష్కరించిన తీరును వివరించండి. 20

(b) "క్లైసిజంతో బాటు జాతీయ దురహంకారం కూడా అభ్యుదయ నిరోధకమైనదే" అని చెప్పిన శ్రీశ్రీమాటల్లోని ఔచిత్యానౌచిత్యాలను చర్చించండి. 20

(c) కర్పూర వసంత రాయల కావ్యం ద్వారా సినారే గారి వర్ణనాలంకార శిల్పచాతుర్యాన్ని విపులీకరించండి. 10

**Q7.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) "జాషువాగారి 'గబ్బిలం' కావ్యం ప్రతీతాత్మక కావ్యం" – సమీక్షించండి. 20

(b) 'శారద లేఖల' ద్వారా తెలియవచ్చే ఆనాటి స్త్రీల స్థితిగతులను, వాళ్ళ మనోభవాలను విపులీకరించండి. 20

(c) "ఇవియేనును సతతంబు నాకు కడునిష్టంబులైయుండు" అని నన్నయ పేర్కొన్న రాజరాజ నరేంద్రుని అభీష్టాలను విపులీకరించండి. 10

**Q8.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

(a) చైతన్య స్రవంతి అంటే ఏమిటో నిర్వచించి, రావిశాస్త్రిగారి 'అల్పజీవి'లో రచయిత ప్రదర్శించిన నూతనత్వాన్ని విశదీకరించండి. 20

(b) "ఆధునిక కథానికా సమున్నత గోపురానికి గురజాడ వారి ఆణిముత్యాలు మూలస్తంభాలు" సమీక్షించండి. 20

(c) ఆత్రేయగారి నాటకశిల్ప కళా కౌశల్యాన్ని, సంభాషణా చాతుర్యాన్ని 'ఎన్.జి.ఓ.' నాటకం అధారంగా నిరూపించండి. 10